ChimataMusic.com
Patha Patala Parnasala

# మధుమాస వేళలో.. మరుమల్లె తోటలో

చిత్రం: అందమె ఆనందం (1977)

పాడినవారు: బాలు

సంగీతం: సత్యం

గీత రచయిత:

---

పల్లవి:

మధుమాస వేళలో.. మరుమల్లె తోటలో

మధుమాస వేళలో.. మరుమల్లె తోటలో

మనసైన చిన్నది.. లేదేలనో

మధుమాస వేళలో.. మరుమల్లె తోటలో

ఆఆ..ఆఆఆ..ఆహా..ఆఆఆఆ..ఆఆఆ

ChimataMusic.com
Patha Patala Parnasala

చరణం 1:

ఆడింది పూల కొమ్మ.. పాడింది కోయిలమ్మ

అనురాగ మందిరంలో కనరాదు పైడిబొమ్మ

ప్రణయాలు పొంగే వేళా.. ఆఆఆ..ఆఆ..ఆ ప్రణయాలు పొంగే వేళా

నాలో రగిలే ఎదో జ్వాల

మధుమాస వేళలో.. మరుమల్లె తోటలో

చరణం 2:

ఉదయించె భానుబింబం.. వికసించలేదు కమలం

నెలరాజు రాక కోసం వేచింది కన్నె కుముదం

వలచింది వేదనకేనా.. ఆఆఆ..ఆఆ.. వలచింది వేదనకేనా

జీవితమంతా దూరాలేనా..

మధుమాస వేళలో.. మరుమల్లె తోటలో

మనసైన చిన్నది.. లేదేలనో

మధుమాస వేళలో.. మరుమల్లె తోటలో

ChimataMusic.com
Patha Patala Parnasala